తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
07 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# పెద్దపల్లిలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్



- కాంగ్రెస్ లోకి 6వ వార్డు మాజీ కౌన్సిలర్
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు
- మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే
- 1,5,13, 14,15,16, 17,18,32,33,34,35,36వార్డుల్లో ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే భాధ్యత మీది.. అభివృద్ధి చేసే భాధ్యత నాది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి,ఫిబ్రవరి 06(జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల కు ముందు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకోబోతున్నామన్నారు.

మిగతా8లో

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి
# ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 6 (జనంసాక్షి)** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026?28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



# కరీంనగర్‌లో చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఓడిపోతుందని తెలిసే కరీంనగర్ కు సీఎం రాకుండా పారిపోయారు..
- ఎంఐఎం కు కాంగ్రెస్ మేయర్ పదవి ఆఫర్..
- ఢిల్లీ నుండి గల్లీకి నిధులు తెచ్చే దమ్ము బీజేపీకే ఉంది..
- కరీంనగర్ డివిజన్ల ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం కు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ ఒప్పదం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం

6వ పేజీలో

## మహిళలు ఆర్థికంగా, సామాజికంగా
# అన్ని రంగాల్లో ముందుండాలి

**డాక్టర్. ఎమ్మెల్యే సంజయ్ కుమార్..**









6వ పేజీలో

# ఉపాధి హామీ ద్వారా నిరుపేద కూలీలకు జీవనోపాధి సర్పంచ్ భూక్య రజిత



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 06, (జనంసాక్షి) :** ఉపాధి హామీ ద్వారా నిరుపేద కూలీలకు ఉపాధి ఇవ్వడం జరుగుతుందని కూలీలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భూక్య రజిత సంతోష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని జై సేవాలాల్ తండా గ్రామ పరిధిలో శుక్రవారం ఎల్లమ్మ వాగు ప్రాంతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎ కింద 100 రోజుల పనులను గ్రామ సర్పంచ్ భూక్య రజిత సంతోష్ ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని నిరుపేద కూలీలకు జీవనోపాధి మెరుగుపడేందుకు వారి కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి ఉపాధి హామీ పనులు భవిష్యత్తులో కూడా కొనసాగించబడం జరుగుతుందని సర్పంచ్ భూక్య రజిత సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీత్య నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, వార్డ్ సభ్యులు భూక్య భీల్య నాయక్, భూక్య మదన్ నాయక్, భూక్య అమూర్త బాయి, గుగులోల్ సునీత, రమేష్ నాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ గ్రామంలో గొర్ల, మేకల అంగడీ ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 06, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం గొర్ల, మేకల అంగడీని సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులు గొర్రెలు, మేకలు క్రయ, విక్రయల కోసం ఇతర గ్రామాలకు వెళ్ళడమే కాకుండా దూర ప్రాంతాలకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా సమయాన్ని వృద్ధా చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్థుల కోసం ఈ అంగడీని ప్రారంభించినందున పరిసరా గ్రామాల ప్రజలు కూడ గొర్ల, మేకల అంగడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాపూరం వెంకట్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, పంచాయితీ పాలకవర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో మహిళ సమైక్య భవనాలు



**గంభీరావుపేట ఫిబ్రవరి 06 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో తెలంగాణలో మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు లోన్లు వడ్డీ లేని రుణాలతో పాటు ఆర్టీసీ బస్సులు పెట్రోల్ బంకులు వంటివి ఏర్పాటు చేస్తుంది ఇప్పుడు ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘాలకు 10 లక్షలఉపాధి నిధులు తో శాశ్వత మహిళా భవనాలను నిర్మించాలని అందులో భాగంగా శుక్రవారం రోజు మల్లారెడ్డిపేట గ్రామంలో భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలతో పాటు సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల నాయకురాలు పాల్గొన్నారు

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (జనం సాక్షి)** సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఈనెల 02- న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. 2026--28 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం సమాచార పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు ఈనెల 28 న ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు పంపే జర్నలిస్టుల పేర్ల జాబితాను సమాచార మరియు ప్రజా సంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులు కు పేర్ల జాబితాను పంపవచ్చు. మీడియా యాజమాన్యాలు సూచించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం డిపార్ట్‌మెంట్ వెబ్‌సై{Ùhttp://or.telangana.gov.in qT సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. రాష్ట్ర స్థాయి ,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 09 నుండి ప్రారంభమవుతుంది ని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వేములవాడలో జోనల్ ఆఫీసర్స్, ఆర్‌ఓలు,ఏఆర్‌ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (జనంసాక్షి)** రాష్ట్ర ఎన్నికల సంఘంనియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని,ఎస్‌ఈసీ బుక్ లెట్ వెంట ఉండాలన్నారు ఎస్‌ఈసీమార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలన్నారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్,ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా వేములవాడలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. నేడు, రేపు సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఓటు హక్కు వినియోగించు కోవాలని లీసూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు,సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాబాయి,ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,ఇతహసీల్దార్ జయంత్ కుమార్ పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో షబ్బీర్ అలీసవాల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (జనం సాక్షి)** అభివృద్ధి అంటే పారిపోవడమా?ప్రత్యర్థులు, ప్రస్తుత ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలకు సూటి ప్రశ్నలు ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలపై విమర్శల బాణాలు ఎక్కు పెట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దమ్ముంటే సమాధానం చెప్పండి ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? ప్రజలు నిలదీస్తుంటే సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారు. అభివృద్ధి అంటే ఏంటి?రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాదట! మరి ఇంకేది అభివృద్ధి?ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధి నా మేము ఈ గడ్డపైచేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం. ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాం. అవినీతిపై సవాల్: కరప్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. మీ గత చరిత్ర అంతా అవినీతిమయం. దాన్ని నిరూపించే బాధ్యత మాది. నిజాయితీకి నిలువుటద్దం: షబ్బీర్ అలీ హామీ సాధ్యమైన పనులకి హామీ ఇస్తాఅమలు చేసి చూపిస్తా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండి. వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నాం ఇందిరమ్మ ఇండ్లు,ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి అని షబ్బీర్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 16వ డివిజన్‌లో హోరాహోరీగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం భాగ్యలక్ష్మి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం భాగ్యలక్ష్మి తిరుపతియాదవ్ ప్రచారం హోరాహోరీగా సాగుతుంది. శుక్రవారం స్థానిక మజీద్‌లో డివిజన్‌లో ఉన్న ముస్లీం కలుసుకుని చేతి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు డివిజన్‌లో అభివృద్ధి సంక్షేమమే తమ ఏజెండాయని, అవినీతి అన్యాయంపై పోరాటమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే తాను అందుబాటులో ఉంటానని, నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తానని అభయం ఇస్తున్నారు. కార్పోరేటర్‌గా ఎన్నికయ్యాక అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగంటి శంకర్, సోప్పదండి దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు తోట చంద్రయ్య, 16వ డివిజన్ అధ్యక్షులు ఆకుల రాజిరెడ్డి, నాచగోని దశరథం గౌడ్, సుందిల్ల లక్ష్మీనరసింహ టెంపుల్ డైరెక్టర్ నరేడ్ల శ్రీనివాస్ రావు , కాంతాల కిషన్ రెడ్డి, కుసం రమేష్, గూని వెంకటస్వామి గౌడ్, గుండెటి శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం హామీలు ఎమైనవని బాకీ కార్డు చూపించి కాంగ్రెసోళ్లను నిలదీయండి



## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

మైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 06 (జనంసాక్షి) : రామగుండంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రౌడీ పాలన నడుస్తోందని...రామగుండంలో సాగుతున్న అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 8వ కాలనీలోని 14,17,19వ డివిజన్‌లలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎన్నికల్లో పోటీ పడి గెలువలేక దొంగదారుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురిచేసి పోలీసులతో కేసులు పెడుతామని బెదిరింపులకు చెస్తు విత్ డ్రాలు చేయించి గెలిచానని సంబరపడు తున్నడన్నారు. ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చేప్పేందుకు సిద్ధంగా ఉన్నరన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో జరిగింది విధ్వంసం ప్రశ్నిస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఏమిలేదన్నారు. రామగుండంలో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం ... రాత్రి పూట దొంగలాగా మైసమ్మ దేవాలయాలు దుకాణాలు కుల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు. రామగుండంలో నియంత పాలన పోవాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలాగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయిం చారన్నారు. చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు. అబద్దాలకు మటాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రత్యేక్షంగా సంతకాలు చేసిన అభయ హస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామీలను అమలుపర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే వాళ్లను నిలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు రవి నాయక్, మేడి వనిత సదానందం, దాసరి భాగ్యలక్ష్మి బాలరాజ్, నాయకులు అయిలి శ్రీనివాస్, నారాయ ణదాసు మారుతి, కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మండల అధ్యక్షులుగా బంతిలాల్



**కమ్మరపల్లి ఫిబ్రవరి06(జనంసాక్షి)** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కమ్మరపల్లి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ వరప్రసాద్ తెలిపారు. అధ్యక్షులు కే.బంతిలాల్,ప్రధాన కార్యదర్శిగా ఏ.రత్నమాల, కోశాధికారి టి.ఆనంద్,వర్కింగ్ ప్రెసిడెంట్ టీ.మైత్రి ఉపాధ్యక్షులు డి.రాంపాల్ ,యు.సబిత,కే.రాజశేఖర్,కార్యదర్శులు ఎస్. శ్రీహరి,వి.గీత రాణి,డి.జె.మమత, పి.చంద్రకళ, సిహెచ్ వీణ,ముఖ్య సలహాదారులు మధుసూదన్, రాజేశ్వర్,రంగాచార్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు బంతిలాల్ మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు, హిందీ ఉపాధ్యాయులు సమస్యలపై అలాగే విద్యార్థుల శ్రేయస్సుకై పండిత్ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల విద్యాధికారి యన్.ఆంధ్రయ్య మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆవిష్కరించారు.

# మల్లాపూర్‌లో గ్రామసభ



**మల్లాపూర్, ఫిబ్రవరి 06:(జనంసాక్షి)** మల్లాపూర్ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారంరోజు గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అధ్యక్ష తన తొలి గ్రామ సభ నిర్వహిం చారు. పలు సమస్యల గురించి చర్చిం చినారు. గ్రామం లో కోతులు, కుక్కలు, పందుల బెడద తీర్చాలని ఏనుగు వెంకట్ రెడ్డి అనే వ్యక్తి కోరారు. ఈ సభలో గ్రామ ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,నాయకులు ఎల్లాల జలపతి రెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్, బండి లింగస్వామి గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్,ఏనుగు వెంకట్ రెడ్డి ఏ.వీ. ఆర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి



## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం లో నడుస్తోంది ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రౌడీ పాలన..రామగుండం లో సాగుతున్న అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 8వ కాలనీ 14,17, 19, వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి తో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎన్నికల్లో పోటీ పడి గెలువలేక దొంగదారుల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురి చేసి పోలీసులతో కేసులు పెడుతామని బెదిరింపులకు చెస్తు విత్ డ్రాలు చేయించి గెలిచానని సంబరపడుతున్నడని ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ది చేప్పేందుకు సిద్ధంగా ఉన్నరన్నారు. గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గం లో జరిగింది విధ్వంసం ప్రశ్నిస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఏమిలేదన్నారు. రామగుండం లో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం రాత్రి పూట దొంగలాగా మైసమ్మ దేవాలయాలు దుకణాలు కుల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు. రామగుండం లో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలాగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయించారన్నారు చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రత్యేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామీలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశా లలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే వాళ్లను నిలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు రవి నాయక్ మేడి వనిత సదానందం దాసరి భాగ్యలక్ష్మి బాలరాజ్ నాయకులు అయిలి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి దినపత్రిక వారు టెన్త్ క్లాస్ విద్యార్థులకు గైడ్స్ పంపిణీ



**మల్లాపూర్, ఫిబ్రవరి 06:(జనంసాక్షి)** మండలంలోనిసాతారం గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం సాక్షి పత్రిక వారు టెన్త్ క్లాస్ పిల్లలం దరికీ గైడ్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సాక్షి సర్క్యులేషన్ ఇంచార్జ్ సురేష్ మరియు సర్పంచ్ పోతవి నారాయణ వారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పరీక్షలలో ఉత్తమ మార్కులు తీసుకువచ్చి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. వార్డు సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం అంగన్వాడి కేంద్రాలని పరిశీలించి పాఠశాలలో మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగన్ వార్డు సభ్యులు జంగ ముత్తయ్య, ఒల్లేపు పోచయ్య, అచ్చ చిన్న రాజం, కార్యదర్శి పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ గంద్ర విద్యాధరరావు జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, ఫిబ్రవరి 06:(జనంసాక్షి)** ఘన ంగా డాక్టర్ గంద్ర విద్యాధర్ రావు జన్మదిన వేడుకలు సాతారం గ్రామంలో ప్రభు త్వ పాఠశాలల్లో ఎన్. ఆర్.ఐ డాక్టర్ గంద్ర విద్యాధర్ రావు జన్మదిన వేడుకలు ఈ కార్యక్ర మంలో మననేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొద్దు రాజేష్ విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంపిణీచేశారు రాజేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న విద్యభిమాని విద్యాధర్ రావు గారు మన గ్రామంలో జన్మించడం మన అందరి అదృష్టం అన్ని వారి సహకారంతో మన గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి,భూమేశ్వర్ ఉపాధ్యాయులు చంద్ర ప్రకాష్,అపర్ణ శేషగిరి,శ్రీనివాస్, అన్నపూర్ణ, ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా కళాకారుడు జాకబ్‌కు నివాళులు



**గోదావరిఖని, జనంసాక్షి :**ఇప్టా జాతీయ నాయకులు, ప్రజా కళాకారుడు అమరజీవి జాకబ్ 5వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్ వద్ద ఉన్న జాకబ్ విగ్రహాని కి సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడా వెంకట్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ జాకబ్ గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి ఉద్యోగి గా ఉంటూ, గని కార్మికుల కోసం, పేద ప్రజల కోసం పాటలు, నాటికల ద్వారా చైతన్యం కల్గించారని అన్నారు. అదేవిధంగా సిపిఐ నాయకుని గా కూడా విశేష సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్టా జాతీయ నాయకులు, ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కే.స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర ప్రజానాట్య మండలి నాయకులు కన్నం లక్ష్మి నారాయణ తో పాటు ప్రజా సంఘాల నాయకులు పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, బూడిద మల్లేష్, లక్ష్మి రాజం, ఏఐటియుసి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియాతో బాధపడుతున్న ఫైజల్‌కు

## రూ 20 వేల ఆర్థిక సహాయం



**బోధన్, ఫిబ్రవరి 6 ( జనంసాక్షి ) :** తలసేమియాతో బాధపడుతున్న నిజామాబాద్ జిల్లా కేంద్రం ఆటోనగర్ కి చెందిన ఫైజల్ కు మేము సైతం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నవీన్ కుమార్ గైని 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. తల సేమియా తో బాధపడుతున్న తన కుమారునికి ఆర్థిక సహాయం అందించాలని తండ్రి సోహెల్ కుటుంబసభ్యులు మేముసైతం సంస్థను సంప్రదించారు. ఫైజల్ తలసేమియాతో బాధపడుతున్నారని, బోన్ మ్యారో చికిత్సకై పెద్దమొత్తం లో డబ్బు అవసరం ఉందనగా స్పందించిన మేముసైతం సంస్థ హైదరాబాద్ కి చెందిన హిమజ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దాంతో సామజిక సేవకురాలు హెల్పింగ్ హ్యాండ్స్ హిమజారెడ్డి సహకారంతో ఫైజల్ కు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఫైజల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, వీలైనంత వరకు తోచిన సహాయం చేస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని సేవకార్యక్రమాలు నిర్వహిస్తామని డా నవీన్ కుమార్ తెలిపారు.

# జిల్లాస్థాయి డ్యాన్స్ పోటీల్లో గంభీరావుపేట విద్యార్థులు ప్రతిభ



**గంభీరావుపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భువన్ డాన్స్ మ్యూజిక్ అకాడమి (ఈ టివి 'ఢీ') ఎల్లారెడ్డిపేట వారు 21 డిసెంబర్ 2025 న నిర్వహించిన జిల్లా స్థాయి డాన్స్ పోటి లో ద్వితీయ బహుమతి గా 3,000/- రూ నగదు బహుమతి సాధించిన జెడ్ పి హెచ్ గర్ల్స్ గంభీరావుపేట విద్యార్థినిలు. శుక్రవారం రోజుఆ నగదు బహుమతి అందజేసిన భువన్ అకాడమి నిర్వాహకులు ఉమేష్ . ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బుస్స లక్ష్మణ్ , అశోక్ సంతోష్ , శివకుమార్ , అఫ్షాన్ జబీన్ ,రమేష్ , వేణు , కృష్ణహరి , వేణు గోపాల్ , మంజుల , భానురేఖ , రాజశేకర్ , బ్రహ్మచారి జ్యోతి పాల్గొన్నారు. ఈ బహుమతి సాధించిన విద్యార్థులను వారికి సహకరించిన జ్యోతి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి అభినందించారు

# చందన పూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో జాతీయ సేవ పథకం లో భాగంగా పీవీ. నరసింహారావు పశువైద్య కళాశాల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జహీరోద్దీన్, పశు వైద్య కళాశాల బృందం పశువులకు చికిత్స నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చీగిరి రజిత రామ్ చందర్, వార్డమెంబర్లు, రైతులు, పశు వైద్య సిబ్బంది, విఎల్ఓ నారాయణ, గోపాలమిత్రలు కుమార్, విజయ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేసిన సర్పంచ్ బోయిని రమేష్

### యూనిఫామ్ లు చూస్తు మురిసిపోతున్న చిన్నారులు



**చిగురుమామిడి ఫిబ్రవరి6 (జనంసాక్షి):**అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో అంగన్వాడి రెండవ సెంటర్ లో ప్రభుత్వం అందించిన పిల్లలకు డ్రెస్ కోడ్ డ్రెస్ లను గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలకి ప్లేవే బోధనా పద్ధతి అందించాలని,అలాగే విద్యార్థికి మొదటి గురువు కన్నతల్లి మాత్రమే అని గుర్తు చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతిరోజు సెంటర్ లో కోడిగుడ్లు,ఉచిత భోజనం కూడా పిల్లలకి అందించడం జరుగుతుందని,అందరూ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ డ్రెస్ లను చూస్తూ చిన్నారి పిల్లలు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూదరి పరశురాములు గౌడ్,శిశు సంక్షేమ శాఖ సూపరిండెంట్ నజియా సుల్తానా,కవిత,అంగన్వాడి టీచర్లు పెంటం ఆశ వర్కర్లు సునీత, పుష్పలత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా మచ్కూర్ గంగాధర్

## ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బషీర్



**ఎడపల్లి, ఫిబ్రవరి 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎడపల్లి గ్రామ ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం జరిగిన సమావేశంలో ఎడపల్లి మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షునిగా మచ్కూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బషీర్ (ఎమ్మెస్సీ ఫారం), ఉపాధ్యక్షులుగా నీలం కృష్ణ ( జాన్కంపేట్ ), జక్కం రజిత ( పోచారం ), భార్గవ్ ( జైతాపూర్ ), కార్యదర్శులుగా చింతల రవి ( తానాకలాన్ ), ఎస్కే బాబా ( ఏఆర్పి క్యాంప్ ), రామ స్వామి ( కుర్నాపల్లి ), ప్రచార కార్యదర్శిగా కొండెంగల కాకయ్య ( అంబం ), ముఖ్య సలహాదారులుగా నందాకి శేఖర్ ( బ్రాహ్మణపల్లి ), బాబన్న ( మంగళ్ పాడ్ ), కార్యవర్గ సభ్యులుగా లకావత్ ప్రేమ్ దాస్, దినేష్, భరత్, సీమా బేగం, జమున, ఇమ్రాన్ ఖాన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో మండలంలోని ఉపసర్పం చుల సమస్యల పరిష్కార కోసం ప్రత్యేక దృష్టికి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు. నాకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, రామ్మోహన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేత్రదానం చేసిన కుటుంబసభ్యులకు అభినందనలు



**రామగిరి జనం సాక్షి:03**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాత కీర్తిశేషులు కండమల్లయ్య దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కండమల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని సంతాపం తెలిపారు. నేత్రదానం ద్వారా పలువురికి వెలుగును ప్రసాదించిన కండమల్లయ్య సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. అలాగే ఈ గొప్ప సేవకు ముందుకొచ్చిన కుటుంబాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తిగారు, మొలుమూరు శ్రీనివాస్, కాటం సత్యం, చిందం మహేష్, ముత్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, వీరవేణ శ్రీనివాస్, మైదం ప్రసాద్, రంగు రాజు, ఆసం రాజు, సదాశియ సమ్మయ్య, వీరబోయిన సది మల్లయ్య గౌడ్, పున్నం సత్యనారాయణ, ఉయ్యాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కుటుంబ సభ్యులుగా భార్య ఘట్టం, కుమారులు గట్టయ్య, పోచం, రవి, కుమార్తెలు ఓదమ్మ, లక్ష్మి, అల్లుళ్లు, మనుములు, మనవరాలు, బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు బంగారుతల్లి ప్రేరణ కార్యక్రమం

**జనం సాక్షి రాయికల్:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో 300 మంది విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ తరపున విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మోటివేటర్ కొలగాని నరేష్ విద్యార్థులకు భవిష్యత్ అవసరాల దృశ్య విద్యార్థి దశలో అనుసరించవలసిన వ్యూహాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ఆత్మవిశ్వాసం కెరియర్ మార్గదర్శకత్వం మానవ విలువలు జ్ఞాపకశక్తి పెంపు పై సూచనలు సలహాలు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు ,జీవన్ రెడ్డి, రాజన్న, రజిత, మహేష్ మల్లారెడ్డి లు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు పూర్తి సహకారం అందిస్తాం

### కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ మహిళా మండల సమాఖ్య కార్యాలయాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పద్మను కలిసి మహిళా సంఘాల పనితీరు, స్వయం ఉపాధి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. అనంతరం మండల సమాఖ్య అధికారులు సర్పంచ్‌ను శాలువతో సత్కరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం ఉంటుందని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బిక్షపతి, మల్లయ్య, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



# ఇసుక లారీలకు వెంటనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి

## ఎస్ఐ ఆవుల తిరుపతి




**వీణవంక ఫిబ్రవరి6 (జనం సాక్షి)** వీణవంక మండల ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యమని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.రోడ్డు భద్రత దృష్టిలోఉంచుకొని వీణవంక మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించి ఈ విషయాన్ని టీజీ.ఎండీ.సి కరీంనగర్ అధికారులకు తెలియజేశామని తెలిపారు. ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాల నిరంతర రాకపోకల కారణంగా రహదారులపై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్కన ఉన్న పంటలపై దుమ్ము పడడంతో రైతుల పంటలు దెబ్బతింటున్నాయని మండల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా,మండలంలో ఇసుక రీచ్ల నుండిఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు ప్రధాన రహదారుల రోడ్డుపక్కనే లారీలు పార్కింగ్ చేస్తున్నారని.దీని వల్ల సాధారణ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు,పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రజా భద్రత,రైతుల హితం,రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని కింది చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలి ఇసుక రీచ్ యజమానులు రోడ్డుపై దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి రోజు కనీసం మూడు సార్లు రహదారులపై నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలిట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి,రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.

## ముున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పోలింగ్ సిబ్బంది సహకరించాలి



### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ

**గోదావరిఖని, జనంసాక్షి :**ఫిబ్రవరి 11 న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహినీచడానికి పోలింగ్ సిబ్బంది సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. ఎన్ టి పి సి , పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు , అభ్యర్థులు, ఏజెంట్లు , సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. ఓటరు ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతనే ఓటు వేయడానికి అనుమతించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు కేడం శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు: కమిషనర్లు




**రామగిరి జనం సాక్షి:01**జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా:కె.గోవర్ధన్ అన్నారు.శుక్రవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో "ప్రయాస్" ఆరవ షెడ్యూల్ లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్లు ఎన్ సి డబ్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 69 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ కాగితరహిత సేవలు అందించడమే లక్ష్యంగా సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ (అ-అంఖీఇా) పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు, ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ అన్నారు.సింగరేణి లోనే కాకుండా, కోల్ ఇండియా స్థాయిలో రామగుండం-3 ఏరియా నందు కాంట్రాక్టు ఉద్యోగులకు సిఎంపిఎఫ్ లావాదేవీలు సి-కేర్స్ (అ-అంఖీఇా) పోర్టల్ లో అప్లోడింగ్ చేయుటలో మొదటి స్థానంలో ఉందని అందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందినీ అభినందిస్తూ కమిషనర్ జి.యంకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం ఈ నెల 28న ఉద్యగ విరమణ పొందనున్న సిఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి నీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం, ఉద్యోగులు సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సిఎంపిఎఫ్ సిబ్బంది అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి, కుమార స్వామి, తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపాక అంగన్వాడీ పాఠశాలకు ఫ్యాన్ అందజేసిన వార్డ్ మెంబర్ కత్తి సురేష్



**వీణవంక ఫిబ్రవరి 6 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో శుక్రవారం రోజున రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ కేంద్రానికి 6వ వార్డు సభ్యుడు కత్తి సురేష్ అంగన్వాడి చిన్నారులకు ఫ్యాన్, అందజేశారు. కొండపాక అంగ న్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఫ్యాన్ లేకపోవడంతో రానున్న వేసవికాలంలో విద్యార్థులు ఇబ్బం దులు పడుతారని గ్రహించి తన స్వంత ఖర్చులతో వార్డు సభ్యుడు సురేష్ కొండపాక గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామితో కలిసి అంగన్వాడీ టీచర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కుడిపెల్లి మల్లీశ్వరీ,మాధవి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో ఎమ్మెల్యే మక్కాన్ పర్యటన



**గోదావరిఖని, జనంసాక్షి ;**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 25, 26, 27, 28, 29, 30 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలతో కలిసి లింగపూర్, విలేజ్ రామగుండం, రైల్వే స్టేషన్, రామగుండం ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ప్రజా సమస్యలపై స్పష్టమైన దృష్టితో పనిచేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రామగుండం అభివృద్ధికి గతంలో చేసిన పనులను గుర్తు చేస్తూ, రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి లభిస్తున్న విశేష స్పందన కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా చూపిస్తోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి బాటలో రామగుండాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల తొలగింపు



**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో వాట ర్ ట్యాంక్ చుట్టూ పెరిగిన తుమ్మల తొలగింపు పనులను శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. 5 లక్షల గ్యాలన్ ల వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల పెరిగాయి. దీంతో జెసిబి యంత్రంతో వీటిని తొలగించడం జరిగింది. అదేవిధంగా సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ వరకు రోడ్డు వెంబడి పెరిగిన తుమ్మలు చెత్తాచెదారం తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు బోగే సతీష్, సోమరపు సూత్రం, సూత్రం శ్రీధర్ పాల్గొన్నారు.

# సాగు పంటల వివరాల నమోదు తప్పనిసరి

## వ్యవసాయ అధికారి వినోద్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6, (జనం సాక్షి)** మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలో శు క్రవారం నాడు వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ రైతులు సాగుచేసిన పంటలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సాగు పంటల వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల రక్షిత పురుషో త్తం , రైతుల తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామంలో మంచినీటి సరఫరా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న మిషన్ భగీరథ అధికారులు, సర్పంచ్ చీటీ సునీత

**ముస్తాబాద్ ఫిబ్రవరి 6 (జనంసాక్షి)**

ప్రజలకు రానున్న వేసవిలోమంచినీరు అందించుటకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికల్లో చేపట్టాలని మండలంలోని గూడూరు గ్రామ సర్పంచ్ చీటీ సునీత వెంకట్ నర్సింగరావు అధికారులను కోరారు. భాగంగా శు క్రవారం మండలములోని గూడూరు గ్రామంలో సర్పంచ్ చీటీ సునీత తో కలసి మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని గ్రామాల్లో రానున్న వేషంలో ప్రజలకు సాగునీరు సక్రమంగా సరఫరా చేయుటకు మిషన్ భగీరథ అధికారులు మండల అధికారులతో కలిసి సర్పంచులు కార్యదర్శులు తో కలిసి రెండు పర్యాయాలు ఎంపీడీవో కార్యాలయములో సమావేశాలు నిర్వహించారు దానిలో భాగంగా శు క్రవారం గూడూరు గ్రామంలో అధికారులు మంచినీటి సరఫరా లో ఉన్నటువంటి ఇబ్బందులను స్థానిక పంచాయతీ పాలకవర్గంతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు అందించుటలో పూర్తిస్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేసే వారిని గ్రామపంచాయతీలకు నూతన పాలకవర్గాలు ఏర్పడిన తర్వాత గ్రామాల్లో మంచినీటి పైప్లైన్ల రిపేరు సరఫరా పంచాయతీలకే అప్పగించడంతో సమస్యలు మొదలయ్యాయని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో రూపాయి బ్యాలెన్స్ లేక బాధ్యతలు చేపట్టిన గ్రామాలు ఎన్నో ఉన్నాయని అన్నారు గత రెండు సంవత్సరాల కాలంలో అధికారుల పాలన ఉన్నందున గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని గతంలో పైపులైన్ మీటర్ లోపల వేయాల్సిన పైపులు కేవలం ఫీట్ కందకం కూడా తీయకుండా పైపులైన్ వేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గేటు వళ్లు చెడిపోతే నూతన గేట్ వాల్ కు 1500 కోటి చొప్పున కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు గ్రామపంచాయతీలో డబ్బులు లేవని ప్రస్తుత వేసవిలో నీటి సరఫరాతో పాటు మురుగు కాలువల సమస్య పేరుకపోయినా చెత్తాచెదారం తొలగించుటలో సర్పంచులపై భారం పడుతుందని పేర్కొన్నారు గతంలో వేసిన పైపుల్లో నాణ్యత లేదని వాటిని వేయడంతో నీరు లీకైన జాగల వాహనాలు వెళ్లడంతో పైపులు పగిలిపోతున్నాయని దీనితో నీటి సమస్యకు ఇబ్బందులు అవుతున్నాయి అన్నారు అధికారులు



స్పందించి నీటిని సరఫరా చేసే పైపులను మరవతులు చేసి ర్యాంకుల్లోకి ప్రజలకు సరిపడు నీరును వచ్చేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు గూడూరు గ్రామంలో పైపులైన్లు గేటువాళ్లు సరిగా లేవని ట్యాంకులకు నీరు రాక మా సొంత బావి నుండి ట్యాంకులకు నీరు పంపింగ్ చేస్తున్నామన్నారు. ఇంట్రా ఏఈ దివ్య మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గతంలో వేసిన పైపులైన్లపై పై అధికారులకు విన్నవిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ వహీద్ ఉపసర్పంచ్ ప్రభాకర్ నాయకులు ఈటి నరసింహా రావు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలి

### డాక్టర్. ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

**జనం సాక్షి రాయికల్ :**

మండలంలోని ఆలూరు, రాజనగర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి ఒక్కో గ్రామానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా, వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.గ్రామాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని గత కొంతకాలంగా విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ, ఏపీఎం నరహరి, పి.ఆర్ ఏఈ సివి ప్రసాద్, సర్పంచులు నల్లాల స్వామి, భారతపు రాజేష్, ఉప సర్పంచులు సల్ల మహేష్, శ్రీనివాస్, మండల నాయకులు రవీందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, మోర హనుమాండ్లు, గన్నెరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో చేతులెత్తేసిన కాంగ్రెస్

సిగ్గు చేటన్నారు. "గంగులా నేనడుగుతున్నా , నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిండా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా? అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ డివిజన్ల ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.

భాగంగా శుక్రవారం రోజు సాయంత్రం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఆయా స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్ మాట్లాడారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇయాళే నిద్ర లేచినట్లుంది. కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయించి నేను బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తుంటే, వాళ్లకు భయమేసి ఇప్పుడు కరపత్రం కొట్టించి మేమే కేంద్రం నుండి నిధులు తెచ్చారని చెప్పడం సిగ్గు చేటని, నేనడుగుతున్నా , గంగులా, నీ ముఖం మోదీకి తెలుసా? నిన్ను గుర్తుపడతారా? బీజేపీ కాకుండా బీఆర్ఎస్ అడిగితే నిధులు ఇస్తారా?... మోదీ నన్ను పిలిచి శభాష్ అని అభినందించి కరీంనగర్ కు అడిగిన నిధులు ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్ల నిధులు వచ్చి రడీగా ఉన్నయ్ అని తెలిపారు.

కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పూర్తిగా చేతులెత్తేసింది. ఈ విషయం తెలియడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండిలో మీటింగ్ పెట్టి అటు నుండి అటు పారిపోయిండు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేతల గురించి చెప్పాల్సిన పనే లేదు. అట్లాంటి పార్టీకి ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? పేదలకు ఇండ్లు ఇచ్చారా? మహిళలకు రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.6 వేలు ఇచ్చారా? పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్ను సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడతారు. ఆఖరికి రోడ్డుపై నడవాలంటే కూడా పన్నులు బాదుతారు జాగ్రత్త అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## పెద్దపల్లిలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్

ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంట రమేష్, మాదూరి వినోద్, ఇల్లందుల రజనికృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచాల వరప్రసాద్, నార్ల నాగభూషణం, కొమురవెల్లి జయప్రకాష్, వెలిశాల రాజు, గిరి, సతీష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

**మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ప్రచారం**

పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ మైదానంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు గారు మార్నింగ్ వాక్ చేశారు. వాకర్స్ తో ఆప్యాయంగా వాకింగ్ చేస్తూ మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వాకర్స్ కృషి చేయాలని తెలిపారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలో 1వ వార్డు పూరెళ్ళ శైలజ, 5వ వార్డు గుజ్జుల కుమారస్వామి, 13వ వార్డు పాగాల శ్రీకాంత్, 14వ వార్డు మహమ్మద్ అస్లం పర్వేజ్, 15వ వార్డు నేత్తెట్ల కొమురయ్య ఏకుమార్, 16 వ వార్డు నాంసాని శ్రీనివాస్, 17వ వార్డు తోట ఫణిందర్, 18 వ వార్డు భూతగడ్డ సంపత్, 32వ వార్డు తిర్రి శ్రీలత,33 వ వార్డు భూతగడ్డ స్వప్న,3వ వార్డు యం.డి.ఎ అష్రాఫ్ షరీఫ్, 35వ వార్డు దేవనంది రమాదేవి,36 వ వార్డు ముస్కాన్ నాజ్ లకు మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండని ప్రజలను కోరారు. పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తూ అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా దూసుకుపోతోందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలకు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు.

ఎన్నికలు రాగానే బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఓట్ల కోసం తిరుగుతారని, వారి మాయమాటలకు ప్రజలు ఎవరూ మోసపోవద్దని కోరారు. ఓట్ల సమయంలో వచ్చే బిఆర్ఎస్, బీజేపీ పార్టీల వారిని ప్రజలు తరిమికొడతారని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి కౌన్సిల్ కు పంపిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## భీమన్న ఆలయంలో హుండీ లెక్కింపు

**❑2, కోట్ల74 లక్షల,62,వేల 765 రూపాయల ఆదాయం**

**వేములవాడ,ఫిబ్రవరి,6 (జనంసాక్షి):**

రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని భీమేశ్వరాలయం నందు 13 రోజుల హుండీ 2 రోజు లు లెక్కింపు నిర్వహించారు.హుండీ ఆదాయం మొదటిరోజు రూ. 1 కోటి 72 లక్షల 76 వేల 469, రెండవ రోజు రూ. 1 కోటి 01 లక్షల 86 వేల 296, మొత్తం 2,74,62,765 ఆదాయం సమకూరిందన్నారు. బంగారం, వెండి మొదటిరోజు మిశ్రమ బంగారం : 75 గ్రాములు 300 మిల్లి గ్రాములు సమకూరింది అన్నారు. రెండవ రోజు మిశ్రమ బంగారం : 43 గ్రాములు 500 మిల్లి గ్రాములు మొత్తం= 118 గ్రాములు- 800మిల్లి గ్రాములు. మొదటిరోజు మిశ్రమ వెండి : 06 కిలోల 800 గ్రాములు రెండవ రోజు మిశ్రమ వెండి : 04 కిలోల 200 గ్రాములు మొత్తం 11 కిలోలుహుండీ లెక్కింపులో సమకూరినట్లు అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపు లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి , ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ రాజమౌళి , ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ , హోమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఆలయ సిబ్బంది తో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి వారు హుండీ వెంపకము లో పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**వేములవాడ(జనంసాక్షి):**



ఈ నెల 14, 15, 16 తేదీల్లో వేములవాడ లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీ?ఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు,పార్కింగ్ సదుపాయాలు,క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

# భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలి

❑ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ❑ వేములవాడలో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన



**వేములవాడ, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):** వేములవాడ జరిగేమహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్ ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఈ రాజేష్ కు సూచనలు చేశారు. క్యూ లైన్లు పరిశీలించి, నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుంచి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణ కట్టను పరిశీలించి పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.జాతర వైభవంగా నిర్వహించాలిమహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి.. జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీ పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా మడ్డి సాయికిషోర్ గౌడ్ 5,000 ఆర్థిక సహాయం

- ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటిచెప్పారు యువ నాయకులు మడ్డి సాయికిషోర్ గౌడ్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 06(జనంసాక్షి) :** మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు న్యాతరి రాజయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మడ్డి సాయికిషోర్ గౌడ్ కల్వల ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ 3,000, కల్వల ప్రభాకర్ 2,000, మొత్తం 5,000/- రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా, కష్టాల్లో ఉన్నా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల రమేష్, రాజశేఖర్, రామకృష్ణ, అజయ్, అరవింద్,కార్తీక్,తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.



# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 06(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కాల్వల శంకరమ్మ ఓదెలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని కాలనీలు, వీధులలో పర్యటిస్తూ ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటేసి శంకరమ్మ ఓదెలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధికి పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని, మౌలిక వసతుల విస్తరణతో పాటు సంక్షేమ పథకాల అమలులో సుల్తానాబాద్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వంలోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రజలు మరోసారి ఆశీర్వదించి కారు గుర్తును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కల్వల శంకరమ్మ ఓదెల మాట్లాడుతూ, వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన లక్ష్యమని, తాను గెలిస్తే తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటి సమస్య తెలుసుకుని పరిష్కరించేలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వేయికండ్ల నరేందర్, కార్యకర్తలు, మహిళలు, యువకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

# మరింత అభివృద్ధి జరుగుతుంది

❑ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 06(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే రానున్న రోజులలో మరింత అభివృద్ధి జరుగుతుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ వార్డు 13వ వార్డు నాలుగో వార్డ్ 15వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిసిద్ధ తిరుపతి, 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థివేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగాదాసు మంజుల రవీందర్, నాలుగవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బిరుదు కృష్ణ, 11వ కౌన్సిలర్ అభ్యర్థి కలువల అంజలి సాగర్, 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దున్నపోతుల లలిత రాజయ్యల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని సన్న బియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా తో పాటు సన్న వడ్లకు బోనస్ ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్కరికి రేషన్ కార్డు గాని, ఇల్లు గాని ఇచ్చిందా అని ప్రశ్నించారు.

# సుల్తానాబాద్ లో బిజెపి ప్రచారం

- సుల్తానాబాద్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరాలి
- 4, 15వ వార్డుల ప్రచారం కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి పిలుపు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 06(జనంసాక్షి) :** మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ 15 , 4వ వార్డులలో అభ్యర్థులు లిగుడ్ల బిందు - వెంకటేష్‌లి మరియు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని బిజెపి సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి రాణి రుద్రమదేవి, ఎమ్మెల్సీమల్క కొమురయ్య బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్సీ,మల్క కొమురయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ, దేశం మొత్తం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దాదాపు అన్ని రాష్ట్రల్లో బిజెపి అధికారం లోకి వచ్చింది అని సుల్తానాబాద్ అభివృద్ధి చెందాలి అంటే బిజెపి అభ్యర్థులు అందర్నీ ప్రజలు ఆదరించాలని, 15,4,వ వార్డు అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి, మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మీస అర్జున్ రావు, కడారి అశోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, కామని రాజేంద్రప్రసాద్, కందుల శ్రీనివాస్, ఎ గోలపు శ్రీనివాస్, కొమ్ము తిరుపతి, ఎ గోలపు సదయ్య గౌడ్ చాతరాజు రమేష్, కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.